


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్ధిపేట

బుధవారం 9 అక్టోబర్ 2024

# తప్పులు లేకుండా డిజిటల్ సర్వే...

- జిల్లా కలెక్టర్ నర్సాపూర్ ఆర్డివో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శన
- ఫ్యామిలి డిజిటల్ కార్డు డేటా ఎంట్రీ
- నిషిత పరిశీలన
- కొన్ని కుటుంబాల డేటా ఎంట్రీ
- స్వయంగా నమోదు చేసిన జిల్లా కలెక్టర్ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి డిజిటల్ ఫ్యామిలీ కార్డు డేటా ఎంట్రీ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే సమర్థవంతంగా నిర్వహించామని స్వయంగా కొన్ని కుటుంబాల సమాచారాన్ని ఆన్లైన్ లో నమోదు చేసారు . ఫ్యామిలి డిజిటల్ కార్డు డేటా ఎంట్రీ నమోదు విషయంలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా సక్రమంగా సమాచారాన్ని ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు .ఈ కార్యక్రమం లో ఆర్డివో జగదీశ్వర్ రెడ్డి , నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాసులు , కౌడిపల్లి తహసిల్దార్ ఆంజనేయులు , శివంపేట్ ఎంపీడీవో శివంపేట్ నాగేశ్వరరావు , మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ రావు పాల్గొన్నారు.



# ధాన్యాన్ని కొనుగోళ్లు పకడ్బందిగా నిర్వహించాలి



మిగతా 4లో

# నేడు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహణ

- మహిళలు, ప్రత్యేక స్థానం కల్పించేలా వేడుకలు నిర్వహణ.
- డి ఆర్ డి ఓ, మెప్మా ఆధ్వర్యంలో సాంప్రదాయ వంటకాల ప్రదర్శన
- యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో రేపు ఉదయం07 గంటలకు 02కె రన్
- తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా వేడుకలు
- 500 మంది మహిళలు హాజరయ్యే అవకాశం

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 4లో



# మరిన్ని ఆవిష్కరణలు చేయండి...



మిగతా 5లో

# క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టరు ఏం మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతలను వెలికితీయడానికి చీఫ్ మినిష్టర్ కప్-2024 ఒక చక్కటి వేదిక అని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. మంగళవారం సిరిసిల్ల జిల్లా నుండి సిద్ధిపేట జిల్లాలోకి ప్రవేశించిన చీఫ్ మినిస్టర్ కప్ 2024 టార్చును సిద్ధిపేట పట్టణంలోని సిరిసిల్లా రోడ్డులో పెద్దమ్మ దేవాలయం వద్ద నుండి చీఫ్ మినిష్టర్ కప్-2024 టార్చ్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. టార్చ్ ని పట్టుకుని క్రీడాకారులు, కోచ్ లతో ర్యాలీ తీశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లా యువజన మరియు క్రీడా శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లాలో చీఫ్ మినిష్టర్ కప్-2024 టార్చ్ ర్యాలిలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు. జిల్లాలో అక్టోబర్ 8, 9 తేదీలలో ఈ టార్చ్ ర్యాలీలో జిల్లాలోని మారుమూల పల్లెలో గల క్రీడాకారులను వెలికి తీయడమే ఈ చీఫ్ మినిస్టర్ కప్ 2024 ముఖ్య ఉద్దేశమని అన్నారు.ఈ క్రీడలలో జిల్లా నుంచి పాల్గొనే ప్రతి క్రీడాకారులను ఆల్ ద బెస్ట్ తెలియజేశారు. క్రీడలలో జిల్లాను ఎంతో ముందుకు తీసుకెళుతున్నటువంటి కోచ్ లకు అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో ఆసక్తిగల ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పెద్దమ్మ దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించి పెద్దమ్మ ఆశీర్వాచనాలు తీసుకున్నారు. కలెక్టర్ వెంట జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి జయదేవ్ ఆర్య, క్రీడాకారులు, కోచులు తదితరులు పాల్గొన్నారు.




# గోడు వెళ్లబోసుకున్న ఆశావర్కర్లు



మిగతా 3లో

## దళితుల జీవనాధారమైన భూములను జీవిక పరిశ్రమ యాజమాన్యం ఆక్రమించుకొంది

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ ఆరోపణ



చేగుంట: మేజర్ న్యూస్ ::చేగుంట మండలం అనంతసాగర్ గ్రామ శివారులో గల చేగుంటకు చెందిన పేద దళితుల వ్యవసాయ భూములను జీవిక పరిశ్రమ యాజమాన్యం అక్రమంగా స్వాధీనం చేసుకుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డప్పు శివరాజ్ ఆరోపించారు. మంగళవారం చేగుంటలో అంబేద్కర్ విగ్రహం కు వినతి పత్రాన్ని అందించి, గాంధీ విగ్రహం వరకు వెళ్లి అక్కడ విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ చేగుంటలోని జీవిక పరిశ్రమ ప్రక్కన ఉన్న చేగుంటకు చెందిన దళితుల లావోని పట్టా భూములను పరిశ్రమ యాజమాన్యం వారిని భయభ్రాంతులకు గురిచేసి ఆక్రమించుకున్నారని తెలిపారు. అనంతసాగర్ శివారులో గల సర్వే నెంబర్ 402/2 లావోని భూములను పేద దళితులు అనాదిగా సాగు చేసుకుని జీవిస్తున్నారు. ఈ క్రమంలో పరిశ్రమ యాజమాన్యం దృష్టి ఈ భూమిల పై పడిందన్నారు. దళితులను ప్రలోభాలకు గురిచేసి, భూములను తమకు అప్పగిస్తే నష్టపరిహారం ఇస్తామని, పరిశ్రమలో ఉద్యోగాలు కల్పిస్తామని ఆశపెట్టారని అన్నారు. దళితులతో మాట్లాడిన విధంగా వారికి నష్టపరిహారం చెల్లించకుండానే ,చనిపోయిన వారి సంతకాలను సైతం ఫోర్జరీ చేసి భూములను ఆక్రమించుకున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ విషయమై 2023 సంవత్సరంలో కోర్టులో కేసు వేశామని, కేసు ఉండగానే ఇట్టి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, ఇతర అవసరాలకు వాడుతామని, మోసం చేసి పరిశ్రమ యాజమాన్యానికి ఈ సంవత్సరం లో కట్టబెట్టడం దుర్మార్గమన్నారు. పరిశ్రమ యాజమాన్యం తమకు డబ్బులు ఇచ్చేలా ప్రభుత్వం అధికారులు శ్రద్ధ తీసుకొని, పరిశ్రమలో ఉద్యోగాలు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే వారి భూములను వారికే అప్పగించాలని, లేనిపక్షంలో దళిత ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తానని హెచ్చరించారు హెచ్చరించారు.

## దాబాలలో తనిఖీలు నిర్వహించిన

### టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: దాబాలలో కొంతమంది వ్యక్తులు కలిసి న్యూసెన్స్ చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు మంగళ వారం రోజున టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా న్యూసెన్స్ చేస్తున్నారని తొమ్మిది మందిపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కింద పెట్టి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాబాల యజమానులు నిర్వాహకులు దాబాలలో మద్యం సేవించడానికి అనుమతించిన మరియు అక్రమంగా మద్యం అమ్మడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై ఎవరిని కూడా ఉపేక్షించమని తెలిపారు. దాబాల యజమానులు మరియు నిర్వాహకులు చట్ట పరిధిలో ప్రజాశాంతికి భంగం కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు.

# పేకాట స్థావరం పై కొమురవెల్లి పోలీసుల దాడి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండపోచమ్మ గ్రామ శివారులోని జగ్గన్నగారి శంకర్ గౌడ్ షెడ్డు లో మంగళ వారం రోజున కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కొమురవెల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేయగా 6 మంది వ్యక్తులు పారిపోయారు. 05 మంది అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 60,270/- వేల రూపాయలు, 06మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

కొమురవెల్లి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

వైరం రాజు గుండ్లపల్లి ,
వేముల కృష్ణ వీరారెడ్డిపల్లి,
గంగాదేవి వెంకటేష్ గంగసాని పల్లి ,
గుగులోత్ వెంకటేష్ మల్కాపూర్,
మహ్మద్ నిజామ్ కాశిరెడ్డిపల్లి వీరిని పోలీసులు అదుపులోకి తీసుకోగా
మండల స్వామి భవనందాపూర్ ,
నక్కల నాగరాజు యాదగిరిగుట్ట,
మునిగడప భాను మునిగడప ,
వెంకట్ రెడ్డి ,
మాచిరెడ్డి నర్మారెడ్డి నరసన్నపేట,
వెంకటేశం భువనగిరి వీరు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, కొమురవెల్లి ఎస్ఐ రాజు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు



ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## అట్ల బతుకమ్మ నిమజ్జన వేడులను పర్యవేక్షించిన

### మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంఃకర్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ :ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పేట శివారులో పెద్ద పూల వద్ద అట్ల బతుకమ్మ నిమజ్జనా వేడుకలను మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ మంగళవారం రాత్రి పర్యవేక్షించారు ఈ సందర్భంగా బతుకమ్మ నిమజ్జన వేడుకలకు ఇబ్బందులు కలుగకుండా మోరం వేయించి లైట్లను ఏర్పాటు చేయించారు ఈ సందర్భంగా బతుకమ్మలను కాల్వలో వదిలేటప్పుడు మహిళలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమాలను మున్సిపల్ వైస్ చైర్మన్ దగ్గరుండి పర్యవేక్షించారు

## దుర్గామాత మండపాల్లో రాష్ట్ర కార్మిక నాయకులు

### వి.వరప్రసాద్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు



జిన్నారం మేజర్ న్యూస్:శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.బొల్లారం మున్సిపాలిటీ లో పోచమ్మ బస్తీ'లలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి చల్లని చూపులతో సమస్త ప్రజలు సుఖ:సంతోషాలతో ఉండాలని వరప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. ఉత్సవాల్లో పాల్గొన్న వరప్రసాద్ రెడ్డి దంపతులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దిననాథ్, రాజారామ్, చంద్రశేఖర్, జె.జె సింగ్, నవీన్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# తెలంగాణ భూములు కమ్మ సంఘానికి ఎలా ఇస్తారు

## మా భూములు మాకే వినియోగించాలి- ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన శ్రీగిరిపల్లి గ్రామస్తులు



గజ్వేల్ మేజర్ న్యూస్ :తెలంగాణలోని భూములు ఆంధ్రా కమ్మసంఘానికి ఎలా ఇస్తారంటూ, తమ గ్రామ భూములు తమకే కేటాయించాలని శ్రీగిరిపల్లి గ్రామస్తులు మంగళవారం ఆర్డీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని 323 సర్వే నెంబరులో గల 4.20 ఎకరాల భూములను గ్రామేతరులకు కేటాయించారని, దానిని రద్దు చేసి తమ గ్రామ భూములు తమకే వినియోగించాలని కోరారు. దీనిలో రూ.36 గుంటల భూమి ఆంధ్రాకు చెందిన కమ్మ వర్గానికి కులసంఘ భవనం కోసం కేటాయించారని, తెలంగాణ భూములు ఆంధ్రావారికి ధారాదత్తం చేయడమేమిటని ప్రశ్నించారు. తమ గ్రామంలో అన్ని కులాల ప్రజలు ఉన్నారని, వారికి ఎలాంటి కమ్యూనిటీ హాళ్లు నిర్మాణం జరుగలేదని, అలాగే గ్రామానికి మరిన్ని మౌళిక సదుపాయాలు అవసరం ఉన్నాయని, వాటికే తమ గ్రామ భూములు వినియోగించాలని ఆర్డీవో బన్సీలాల్, తహసీల్దార్ శ్రావణ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. తమ గ్రామ భూములు తమకే కేటాయించాలని, లేనిపక్షంలో గ్రామస్తులంతా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు అమరేందర్రెడ్డి, వెంకటనర్సింహ్మారెడ్డి, కుమార్, శ్రీనివాస్, బాలయ్య, రాములు, శ్రీను, వెంకటేశ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# గోడు వెళ్లబోసుకున్న ఆశావర్కర్లు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: వేతనాలు సకాలంలో రాకపోవడంతో పండుగ పూట జీతాలు ఎప్పుడు వస్తాయా అని వేచి చూస్తున్నామని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాల్సిన సమయంలో ఇబ్బందులు పడుతున్నామని ఆశావర్కర్లు మాజీ మంత్రి , స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు తో మంగళ వారం రోజున చెప్పుతూ వారి గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉ ద్యోగులందరికీ ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, సీఎం సీటులో కూర్చున్న తర్వాత ఆ మాటలన్నీ మర్చిపోయారని అన్నారు. ఒకటో తేదీన రావాల్సిన జీతాలు 8వ తేదీ వచ్చినా ఇవ్వకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. తెలంగాణలో ఆడపడుచులు ఎంతో ఘనంగా జరుపుకునే బతుకమ్మ, దసరా పండుగ పూట ఆశవర్కర్లకు వేతనాలు చెల్లించకుండా ఇబ్బంది పెట్టడం పద్ధతి కాదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో, సంక్షేమంలో తమ వంతు కృషి చేస్తున్న ఆశవర్కర్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం శోచనీయమన్నారు. దసరా పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకుంటుంటే, ఆశావర్కర్ల కుటుంబాల్లో ఆవేదన చెందడం బాధాకరమన్నారు. పండుగ పూట ఆడబిడ్డలను కంటతడి పెట్టించకుండా, వెంటనే వారికి జీతాలు చెల్లించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నేడు రాయికోడ్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

## మంత్రి దామోదర్ రాక ఏర్పాట్లను పరిశీలించిన సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ నేడు రాయికోడ్ మునిపల్లి మండలాల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారు అయింది. చైర్మన్ గా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మునిపల్లి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా రాయికోడ్ గ్రామానికి చెందిన వినయ్ కుమార్ లతోపాటు పలురు డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఉదయం 11 గంటలకు జరగనున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మరియు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ ,నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిలు హాజరు కానున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య తెలిపారు.నేడు బుధవారం నాడు ఉదయం 11 గంటలకు రాయికొడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించనున్న మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో పాటు జహీరాబాద్ ఎంపీ శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిలు హాజరవుతున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం నాడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ్ రెడ్డి కేదార్నాథ్ పాటిల్ ఏసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు జహిరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు స్థానిక ఎస్సై నారాయణ తో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రాయికోడ్ మునిపల్లి మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. తనకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా నియమించేందుకు కృషి చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు, ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు సన్మానం .సంగారెడ్డి జిల్లా నూతన గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమింపబడిన ప్రముఖ న్యాయవాది జి అంజయ్యను పలువురు ప్రజా ప్రతినిధులు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ్ రెడ్డి, ఏసయ్య, మండల సర్పంచుల పోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ ప్రభాకర్, పలువురు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ, మాజీ ఎంపీటీసీ లు బాబు కుమార్, జీ కృష్ణ, మాజీ సర్పంచ్ స్వామి దాస్, నాయకులు జి విట్టల్, ఉమరాన్ గుండన్న తదితరులున్నారు.

# దుర్గామాత అనుగ్రహంతో అందరూ బాగుండాలి

## మున్సిపల్ చైర్మన్ ఎన్ సి.రాజమౌళి గుప్త



సంతోషిమాత ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

గజ్వేల్ మేజర్ న్యూస్ :-సిద్దిపేట జిల్లా గజ్వేల్ సంతోషి మాత ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం సంతోషిమాత ఆలయంలో అమ్మవారిని మహాలక్ష్మి దేవిగా అలంకరించారు, పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన, లక్ష పుష్పార్చన నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అనసూయ దంపతుల ఆధ్వర్యంలో, కీర్తిశేషులు ఎన్ సీ రాజయ్య జ్ఞాపకార్థం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ రాజమౌళి మాట్లాడుతూ సంతోషిమాత అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారని నిర్వాహకులను అభినందించారు. అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని అమ్మ అనుగ్రహంతో అందరూ బాగుండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు, శక్తివంతమైన ఈ పర్వదినాలలో శక్తి సంపన్నురాలైన శక్తి ఆదిపరాశక్తి జగన్మాత అమ్మవారిని దర్శించుకుంటే సంపూర్ణ అనుగ్రహం సిద్ధిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ఎన్ సీ సంతోష్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, సంతోషిమాత ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## హర్యానాలో మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం పట్ల హర్షం

### మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్



పెద్ద శంకరంపేట్: హర్యానా రాష్ట్రంలో మూడవసారి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం పట్ల పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ హర్షం వ్యక్తం చేశారు.. మంగళవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ నాయకులు బుగుడాల కృష్ణ.. తదితరులు పాల్గొన్నారు..

## ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడి మృతి



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన దూల్మిట్ట మండలంలోని తోర్నాల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన యాకోజు చంద్రయ్య 75సం"అనే వృద్ధుడు మతిస్థిమితం లేక గ్రామ సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య ఒక కుమారుడు ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ కు సన్మానించిన

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారంనాడు సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ జి అంజయ్యకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు

## అమ్మవారికి ఎమ్మెల్యే పూజలు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి సోమవారం రాత్రి గడికోట, భవానీమందిర్, గంగపుత్ర యూత్, శ్రీరామేసేన, ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట నాయకులు మధు, నారాగౌడ్, ఆర్.ఎన్.సంతోష్. రాజేందర్ గౌడ్, సంగమేశ్వర్,బాసాడ రాజు, పెరుమాండ్లు. కుంట్ల రాములు, కుంట్ల శ్రీనివాస్, లక్ష్మన్, నారాయణ తదితరులున్నారు.

# నేడు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహణ

- మహిళలు, ప్రత్యేక స్థానం కల్పించేలా వేడుకలు నిర్వహణ.
- డి ఆర్ డి ఓ, మెప్మా ఆధ్వర్యంలో సాంప్రదాయ వంటకాల ప్రదర్శన
- యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో రేపు ఉదయం07 గంటలకు 02కె రన్
- తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా వేడుకలు
- 500 మంది మహిళలు హాజరయ్యే అవకాశం : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఈ సంబరాలను కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రేపు కలెక్టరేట్ కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణలో సందర్భంగా, మరియు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, మెప్మా పిడి ఇందిరా, సంబంధిత ఇతర శాఖల అధికారులతో లతో కలసి జిల్లా కలెక్టర్ సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి



సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద లైటింగ్, మంచినీటి సౌకర్యం. సౌండ్ సిస్టం బతకమ్మ జరిగే , అన్ని ప్రాంతాల్లో తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క



తొలగించాలని, ప్రతి మండలంలో బతుకమ్మ సంబరాలను విజయవంతంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. డిఆర్డిఓ మెప్మా ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణ ఆవరణలో సాంప్రదాయ వంటకాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో మెదక్ స్టేడియం నుండి రాందాస్ చౌరస్తా వరకు2కేర్ నిర్వహణకు.మహిళలు బతుకమ్మ ఆడిన తరువాత చెరువుల్లో నిమజ్జనం చేస్తారని నిమజ్జన ఘాట్లు వద్ద విద్యుత్ ఏర్పాట్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.మహిళలు నీళ్లలోకి దిగకుండా భద్రతపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అన్నారు ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం , వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్సు ,, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు.వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం పోలీస్ యంత్రాంగం తరపున పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు.

# ధాన్యాన్ని కొనుగోళ్లు పకడ్బందిగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు




వానాకాలం 2024-25 సీజన్ వరి ధాన్యం సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోళ్లలో ఎ గాలాంటి అవకతవకలకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ,జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆదేశించారు. మంగళవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో వానాకాలం (ఖరీఫ్) - 2024-25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోలుపై ఏఈఓలు, డీపీఎంలు, ఏపీఎంలు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమ్యూనిటీ కో%-%ఆర్డినేటర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఫ్యాక్స్, ఐకెపి, మార్కెటింగ్, శాఖల ద్వారా 463 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఐకెపి ద్వారా (160 ) కొనుగోలు కేంద్రాలు, ఫ్యాక్స్ ద్వారా (284) , డిఎం సివిల్ సప్లై (07) ఎఫ్ పి ఓ -(12) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు ఇందులో సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు 93 ఏర్పాటు చేయగా, దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, 370 ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఈ బోనస్ 48 గంటల్లో (రెండు రోజుల్లో) రైతుల అకౌంట్ లలోకి జమ అవుతుందన్నారు.ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూమెంట్ ప్లాన్ రిజిస్టర్ లనుసన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు ఈ రిజిస్టర్ లలో రైతు పేరు, ఫోన్ నంబర్, సమయం, స్థలం, రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రతి కేంద్రానికి దొడ్డు రకానికి ఓఎన్(ఇ -%కోర్సు) 1, 2, 3, 4...అని, సన్న రకానికి ఓఎన్( ఎస్ -సన్నాలు) 1, 2,

బస్తాలపై ఉండాలని, దీనిని ప్రతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని, దొడ్డు రకానికి పచ్చ దారం, సన్న రకానికి ఎర్ర దారం ఉండాలని, ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారు.ఈ రెండు రకాల ధాన్యం తరలింపుకు వేరు వేరుగా రవాణా సౌకర్యం కల్పించాలని, ధాన్యం తేమ శాతం 17గా ఉండాలని, వానల పట్ల అప్రమత్తంగా ఉంటూ రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు. సన్న బియ్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కొనుగోళ్లపై ప్రత్యేక



దష్టి సారించాలని, ఏ కేంద్రంలో అయినా ఈ సన్నాలకు రూ. 500 బోనస్ పట్ల అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు, చెక్ పోస్టులు, టోకెన్ ల జారీ, వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు, తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు ,,డి ఎం సివిల్ సప్లై హరికష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, డిసిఒ కరుణ, మార్కెటింగ్, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో

# 7వ రోజు వేపకాయల బతుకమ్మ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: జిల్లా కలెక్టరెట్ కార్యాలయములో వేపకాయల బతుకమ్మ 7వ రోజు సంబరాలు తెలంగాణ టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో సంఘం అధ్యక్షుడు జావేద్ అలీ,



సంఘం సెక్రటరీ రవి, మరియు టీఎన్జీవో సభ్యులు మరియు కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు. బతుకమ్మ వేడుక ఘనంగా ప్రారంభమైనది, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ డిఆర్ఓ పద్మజారాణి హాజరై బతుకమ్మ ఉత్సవం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఆత్మను ప్రతిబింబించే ఒక ముఖ్యమైన ఉత్సవం. మహిళలు దీన్ని చాలా ప్రేమతో జరుపుకుంటారని ఈ పండుగ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనవిధానాన్ని సూచిస్తుంది" అని అన్నారు.సంస్కృతి, సంప్రదాయాలకు అధిక ప్రాధాన్యతనిచ్చే ఈ బతుకమ్మ వేడుకల్లో వేపకాయలతో ప్రత్యేక అలంకరణ చేయడం విశేషం. ప్రతి ఏడాది బతుకమ్మ పండుగను తెలంగాణలో మహిళలు అత్యంత ఆప్యాయంగా జరుపుకుంటారని అన్నారు వేపకాయలను ఉపయోగించి బతుకమ్మను నిర్మించడం, తద్వారా ప్రకృతిని, ఆరోగ్యాన్ని ప్రతిబింబించుకోవడం ప్రధాన ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచుతూ, తెలంగాణ ప్రజల సంస్కృతిని పురస్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅసో సియేట్ అధ్యక్షులు శ్రీకాంత్ వెంకట రెడ్డి కోశాధికారి శ్రీనివాస్ గౌస్ ఆస్మి సుధా మణి సుధారాణి శ్రీవాణి పట్టణ శాఖ అధ్యక్షులు శివరాజ్ కార్యదర్శి యాదవ రెడ్డి వివిధ కార్యాలయ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేసినారు.

# రాజగోపాలపేటలో ఘనంగా

## సద్దుల బతుకమ్మ



మేజర్ న్యూస్, నంగునూర్: నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామంలో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే తీరోక్క పువ్వులు తెచ్చి పోటీపడి పెద్ద పెద్ద బతుకమ్మలను పేర్చారు. ఈసారి బతుకమ్మకు తంగేడు,గునుగు పువ్వు కొరత ఉండడంతో ఎక్కువ శాతం బంతి పువ్వుల మీదనే ఆధారపడ్డారు.నంగునూరు మండలంలోని అన్ని గ్రామాల్లో 9వ రోజు సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకుంటే రాజగోపాలపేట గ్రామంలో మాత్రం ఏడవ రోజు సద్దుల బతుకమ్మ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. మహిళలు పట్టు వస్త్రాలు ధరించి ప్రధాన వీధుల్లో ఆట పాటలతో మునిగిపోయారు. గ్రామంలో ఎక్కడ ఎటు చూసినా బతుకమ్మ పాటలతో మార్మోగించారు. బతుకమ్మ ఆటలు అనంతరం పెద్ద చెరువు వద్ద బతుకమ్మలతో ర్యాలీగా వెళ్లి నిమజ్జనం చేశారు. సద్దుల బతుకమ్మకు పండుగకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు రంగురాజు గౌడ్, కమాల్ షరీఫ్,పరమాండ్ల మల్లేశం,మహేష్, మహిళా సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన త్రిబుల్ ఆర్ అవార్డు ఎంక్వైరీ

## తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం ఇస్లాంపూర్, దాతర్ పల్లి, నాగులపల్లి, వట్టూరు రైతులు 36.04 హెక్టర్ల కు రెండవ విడుత అవార్డు ఎంక్వైరీ హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రెండవ విడతలో 36.04 హెక్టర్ లకు ఇటీవలే నోటిఫికేషన్ మరియు డిక్లరేషన్ ప్రకటన కూడా జారీ చేయబడినదనీ ఆర్డీవో శ్రీ జయ చంద్రా రెడ్డి తెలియ జేశారు. ఇట్టి భూములకు సంబంధించి రైతుల యొక్క యాజమాన్య వివరాలను పరిశీలించే నిమిత్తం వరుసగా రెండవ రోజు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఇస్లాంపూర్, దాతర్ పల్లి, నాగులపల్లి, వట్టూరు గ్రామాలలో భూమిని కోల్పోతున్న రైతుల తో సమావేశమై వారికి భూసేకరణ వివరాలు తెలిపి, వారి యాజమాన్య హక్కులను పరిశీలించారు. ముఖ్య మంత్రి దిన పత్రికలలో ప్రకటించినట్లు గా.. బహిరంగ మార్కెట్ ధర ను నష్ట పరిహారం చెల్లించాలని వారు ఆర్డీవో ను కోరారు. ప్రభుత్వం సానుకూలంగా వారి విజ్ఞప్తి నీ పరిశీలిస్తున్న విషయాన్ని ఆర్డీవో వారికి కూలంకషకంగా తెలియపరిచారు. ప్రభుత్వానికి గత భూసేకరణ లాగానే ఇప్పుడు కూడా సహకరిస్తామని రైతులు హామీ ఇచ్చారు.



# శ్రీనివాస్ నగర్ కాలనీలో బతుకమ్మ పండగ



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించనున్నాము,కావున అందరు సాయంత్రం 05:00 లోపు మీయొక్క బతుకమ్మను పేర్చి,సండే మార్కెట్ కు వచ్చి బతుకమ్మ ఆడవలసినదిగా కార్పొరేటర్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు,స్థానిక ప్రజాప్రతినిదులు ముఖ్య అతిధులుగా విచ్చేసి,ఉత్తమ బతుకమ్మలను ప్రైజ్ మనీగా మొదటి ప్రైజ్ మనీ గా 20,000/- రూపాయిలు,రెండవ ప్రైజ్ మనీ గా 15,000/- రూపాయిలు,మూడవ ప్రైజ్ మనీ గా 10,000/- రుపాయిలు కూడా ఇవ్వడం జరుగుతుంది.

# మరిన్ని ఆవిష్కరణలు చేయండి...

**- ద్వితీయ వార్షికోత్సవంలో జీ-ఎలక్ట్రా క్లబ్ సభ్యులకు కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ శాస్త్రి సూచన**

**- ప్రాజెక్టు ఎక్స్ పో విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రాల ప్రదానం - వెబ్ సైట్ ప్రారంభం**

పటాన్ చెరు మేజర్ న్యూస్ .....గీతంలోని విద్యార్థి క్లబ్బులలో ఎంతో ప్రభావశీలంగా నడుస్తున్న జీ-ఎలక్ట్రా క్లబ్ మరిన్ని ఆవిష్కరణలు చేసి మరింత ఉజ్వలంగా ప్రభవించాలని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ రామశాస్త్రి అభిలషించారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలోని జీ-ఎలక్ట్రా క్లబ్ ద్వితీయ



వార్షికోత్సవాన్ని మంగళవారం అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. సాంకేతిక ఆవిష్కరణల పట్ల మక్కువను పెంచడం, గాడ్జెట్ల ఆటోమేషన్ లో పురోగతిని అన్వేషించడంతో పాటు, నూతన సాంకేతికతలను స్వీకరించడం లక్ష్యంగా ఈ క్లబ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీ-ఎలక్ట్రా కొత్త వెబ్ సైట్ ను స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఈఈసీఈ



విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవిలతో కలిసి ప్రొఫెసర్ శాస్త్రి ఆవిష్కరించారు. ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన 22 సాంకేతిక ప్రదర్శనలలో అత్యుత్తమమైన వాటిని అవార్డులను అందజేశారు. ప్రాజెక్టు ఎక్స్ పో విజేతలకు ప్రశంసా పత్రాలను, మెమొంటోలను ప్రదానం చేశారు. గీతం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు జీ-ఎలక్ట్రా విద్యార్థులను అభినందించారు. టెరిటోరియల్ ఆర్మీ నుంచి జాతీయ బహుమతి గ్రహీత ప్రణవ్ ను వారంతా ప్రత్యేకంగా ప్రశంసించారు. గీతంలోని అత్యంత చురుకైన క్లబ్ లలో ఒకటిగా జీ-ఎలక్ట్రాను డాక్టర్ మాధవి అభివర్ణించారు. ఈ క్లబ్ సభ్యులు ఏ పోటీకి వెళ్లినా అవార్డులతో తిరిగొస్తారని డీవీవీఎస్ఆర్ వర్మ ప్రశంసించారు.ముందుగా, జీ-ఎలక్ట్రా అధ్యక్షుడు పల్లె దీపక్ వార్షిక నివేదికను సమర్పించగా, అధ్యాపక సమన్వయకర్తలు ఎం. నరేష్ కుమార్, డాక్టర్ డి.అనితలు సమన్వయం చేశారు.

# విజయ డైరీ చైర్మన్గా బట్టరాజు



కొండపాక మేజర్ న్యూస్: మండల పరిధిలోని బందారం గ్రామంలో విజయ డైరీ నూతన చైర్మన్ గా బట్ట రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వైస్ చైర్మన్ గా గంగుల వెంకటేష్ డైరెక్టర్లు నర్ర నర్సింహారెడ్డి తిరుపతి శ్రీనివాస్ కోమలత తిరుపతవ్వ నీల బ్రహ్మం జాల మల్లయ్య నీల శేఖర్ నీల వేణు నీల వెంకట్ దుంబాల వెంకట్ ల ను ఎన్నుకున్నారు గత ఆరు సంవత్సరాల నుండి పని చేసినవారు బాధ్యతల నుండి ఉపసంహరించుకున్నారు అందుకు పాడి రైతులందరూ ఏకతాటిగా సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఏర్పాటు చేశారు వీరికి రెండు సంవత్సరాలు మాత్రమే పదవిలో కొనసాగే అవకాశం కల్పించారు రెండు సంవత్సరాల తర్వాత తిరిగి నూతన కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా రైతులందరూ అందరూ తీర్మానం చేశారుద.

# రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పంట రుణమాఫీ

**- ఏకకాలంలో రెండు లక్షల పంట ఋణం వెంటనే మాఫీ చేయాలి. - కాలయాపన చేస్తూ ఉంటే రైతులతో ప్రభుత్వం పై పోరాటం చేయవలసి వస్తుంది : రైతు రక్షణ సమితి అధ్యక్షుడు కాసాల రాఘవేంద్ర రెడ్డి**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : రైతు లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పంట రుణమాఫీ ఏకకాలంలో రెండు లక్షల పంట ఋణం వెంటనే మాఫీ చేయాలి.కాలయాపన చేస్తూ ఉంటే రైతులతో ప్రభుత్వం పై పోరాటం చేయవలసి వస్తుంది. రైతు రక్షణ సమితి అధ్యక్షుడు కాసాల రాఘవేంద్ర రెడ్డి అన్నారు.మంగళవారం నాడు రైతు వేదిక సంగారెడ్డి యందు రైతు రక్షణ సమితి నెలవారీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు రక్షణ సమితి అధ్యక్షుడు కాసాల రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ రైతు లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పంట రుణమాఫీ కాలేదనే వేధన అధికంగా ఉంది, ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రెండు లక్షల పంట ఋణం వెంటనే మాఫీ చేయాలి.ఒకవేళ ఇలాగే కాలయాపన చేస్తూ ఉంటే రైతులతో ప్రభుత్వం పై పోరాటం చేయవలసి వస్తుంది అన్నారు.ఏ రైతు కూడ అప్పు చేసి రెండు లక్షల పై ఉన్న అప్పు కట్టకండి అని పిలుపునిచ్చారు.సంగారెడ్డి రైతు విస్తరణ అధికారి శ్రావణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు విడతలుగా రుణమాఫీ జరిగింది, ఎవరికైనా సాంకేతిక కారణాల వల్ల మాఫీ కానీ వారి డాటా ఎంట్రీ చేసాం, రెండు లక్షల పై వాటి గురించి మాకు ఎలాంటి గైడ్ లైన్స్ రాలేదు అన్నాడు. ఈ కార్యక్రమంలో గౌవర అద్యక్షులు రాంరెడ్డి, సామాజిక కార్యకర్త వెంకట్ రెడ్డి, రైతులు రామానుజ రెడ్డి,పాపయ్య సంజీవరెడ్డి, మల్లేష్, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.



# ఆవిష్కరణలు చేయండి

- ద్వితీయ వార్షికోత్సవంలో జీ-ఎలక్ట్రా క్లబ్ సభ్యులకు కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ శాస్త్రి సూచన,
- ప్రాజెక్టు ఎక్స్ పో విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రాల ప్రధానం ,వెబ్ సైట్ ప్రారంభం





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతంలోని విద్యార్థి క్లబ్బులలో ఎంతో ప్రభావశీలంగా నడుస్తున్న జీ-ఎలక్ట్రా క్లబ్ మరిన్ని ఆవిష్కరణలు చేసి మరింత ఉజ్వలంగా ప్రభవించాలని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ రామశాస్త్రి అభిలషించారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలోని జీ-ఎలక్ట్రా క్లబ్ ద్వితీయ వార్షికోత్సవాన్ని మంగళవారం అత్యంత ఉత్సాహంగా జరువుకున్నారు. సాంకేతిక ఆవిష్కరణల పట్ల మక్కువను పెంచడం, గాడ్జెట్ల ఆటోమేషన్ లో వురోగతిని అన్వేషించడంతో పాటు,నూతన సాంకేతికతలను స్వీకరించడం లక్ష్యంగా ఈ క్లబ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీ-ఎలక్ట్రా కొత్త వెబ్ సైట్ ను స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ ఎస్ఆర్ వర్మ, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవిలతో కలిసి ప్రొఫెసర్ శాస్త్రి ఆవిష్కరించారు. ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన 22 సాంకేతిక ప్రదర్శనలలో అత్యుత్తమమైన వాటిని అవార్డులను అందజేశారు. ప్రాజెక్టు ఎక్స్ పో విజేతలకు ప్రశంసా పత్రాలను, మెమెంటోలను ప్రదానం చేశారు. గీతం, హైదరాబాద్ అదనవు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు జీ-ఎలక్ట్రా విద్యార్థులను అభినందించారు. టెరిటోరియల్ ఆర్మీ నుంచి జాతీయ బహుమతి గ్రహీత ప్రణవ్ ను వారంతా ప్రత్యేకంగా ప్రశంసించారు. గీతంలోని అత్యంత చురుకైన క్లబ్ లలో ఒకటిగా జీ-ఎలక్ట్రా ను డాక్టర్ మాధవి అభివర్ణించారు. ఈ క్లబ్ సభ్యులు ఏ పోటీకి వెళ్లినా అవార్డులతో తిరిగొస్తారని డీవీవీఎస్ఆర్ వర్మ ప్రశంసించారు. తొలుత, జీ-ఎలక్ట్రా అధ్యక్షుడు పల్లె దీపక్ వార్షిక నివేదికను సమర్పించగా, అధ్యాపక సమన్వయ కర్తలు ఎం.నరేష్ కుమార్, డాక్టర్ డి.అనితలు సమన్వయం చేశారు.ఎంఎం

# మేయర్‌కు సద్దుల బతుకమ్మ వేడుకలకు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రంగు రంగుల వూలను ఒద్దికగా పేర్చి.. రాగయుక్తమైన పాటలకు లయబద్ధమైన తాళం వేస్తూ మహిళలు ఆడిపాడాతారని, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని దేవాలయం అర్చకులకు మేయర్ తెలియజేశారు. మంగళవారం నిజాంపేట్ గ్రామ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం అర్చకులు రాము పంతులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 10వ తేదిన సద్దుల బతుకమ్మ, 12వ తేదిన విజయదశమి వేడుకలు నిర్వహించబడునని, ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేయాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్, సీనియర్ నాయకులు బొర్రా చందు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీలలో దోమల బెడద తీవ్రంగా ఉన్నందునా క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని స్థానిక కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. దోమల బెడద నియంత్రణకు వారానికి కనీసం రెండు సార్లైనా కాలనీలలో ఫాగింగ్ చేస్తూ ఉండాలని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉండా లని ఆయన సూచించారు. సోమవారం సాయంత్రం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విమలా దేవినగర్ లో ఆయన పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో ఫాగింగ్ సక్రమంగా చేయడం లేదని, దోమల బెడదను పరిష్కారానికి చర్యలు తీసుకోవా లని స్థానికులు, కార్పొరేటర్ కు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన ఆయన, కాలనీ లో చేపడుతున్న ఫాగింగ్ ప్రక్రియను వారి ముందే కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. పైప్ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడు తూ..ప్రతి కాలనీలో, ప్రతి వీధిలో దోమల నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.ఫాగింగ్ వూర్తయిన తర్వాత తప్పని సరిగా స్థానిక ప్రజల నుండి సంతకాలు తీసు కోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. తదనంతరం ఆయన ఈ కాలనీలో రైల్వే లైన్ కు, ప్రహరీ గోడకు ఫెన్సింగ్ వేసి శానిటైజేషన్ చేయ్యడానికి ప్రతిపాదనలను సిద్ధం చేయా లని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తమ కాలనీలో సమస్యలను పరిష్కరించి నందుకు కాలనీ వాసులు, కార్పొరేటర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ★ఇప్పుడంతా డైవర్షన్ రాజకీయం నడుస్తోంది కార్పొరేటర్



కాలనీవాసులనుద్ధేశించి కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ...ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ప్రజలు ఆయా పథకాలను ఎక్కడ అడుగు తారోనని భావించిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రజల దృాఎష్టిని మరలిచేందుకే హైడ్రాను ముందుకు తెచ్చారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం డైవర్షన్ రాజకీయం నడువుతుందని ఆయన విమర్శించారు. రాష్ట్రమంతటా హైడ్రా చర్చ నడుస్తోందని తెలిపారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చెరువు పరిసరాలలో నివసిస్తున్న ప్రజలకు హైడ్రా భయం పెరిగి పోయిందని అన్నారు. హెచ్ ఎం డబ్ల్యూస్ విభాగంలో డబ్బులే లేవని, వారికి రూ 100 కోట్ల ఆదాయం ఉంటే, రూ 200 కోట్లు ఖర్చు వస్తుందని తెలిపారు. ఉచిత నీటి పథకం బూటకమని, ఒకప్పుడు మనకు నెలకు రూ 100,150 వచ్చే నల్లా బిల్లు, ఇప్పుడు వేలలో వస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ వనజ, నజీర్, కాలనీ సభ్యులు రవికిరణ్, దత్తాత్రేయ, హరి ప్రసాద్, శివ,విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రత కోసం పైసాబజార్ 'షీల్డ్' ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: వినియోగదారుల భద్రతను పెంచడమే లక్ష్యంగా 'షీల్డ్'ను ప్రారంభించామని పైసాబజార్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ముఖేష్ శర్మ తెలిపారు. అన్ని సేవలు, ఎండ్ పాయింట్లు, అత్యాధునిక అంతర్గత పరిష్కారం కోసం రూపొందించామని తెలిపారు. అనధికారిక యాక్సెస్, సైబర్టాక్లను నిరోధిస్తుందని పేర్కొన్నారు. ప్రతి నిమిషానికి దాదావు ఒక మిలియన్ అభ్యర్థనలు పైసాబజార్ ఏపీఐ సిస్టమ్లను షీల్డ్ కఠినమైన పరిశీలన, భద్రతా ప్రమాణాలను నిర్వహిస్తుందని తెలిపారు. సైబర్ బెదిరింపులు ఎక్కువ అవుతున్న దృాఎష్ట్యా సమగ్ర భద్రతా చర్యల అవసరాన్ని గుర్తిస్తుందన్నారు. ఇది వినియోగదారుల సాధికారత కోసం రూపొందించబడిందని తెలిపారు. ఇది వివిధ స్థాయిలలో డేటాను సంగ్రహించడం, పరిశీలించడం ద్వారా ట్రాఫిక్ విశ్లేషణను సులభతరం చేస్తుందన్నారు.

# మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డికి ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 14వ డివిజన్ అధ్యక్షుడు బొబ్బ శ్రీనివాస్, డా.కేతినేని బాలాజీ మంగళవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డా.కేతినేని బాలాజీ మాట్లాడుతూ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న శ్రీ బాలాజీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ ఇంప్లాంట్ సెంటర్, పాలి క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్, సీనియర్ నాయకులు బొర్రా చందు ముదిరాజ్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

# కోలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గంధం పృథ్వీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం పృాఎథ్వి కోలన్ శ్రీనివాస్ రెడ్డికి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



కాప్రా,మేజర్ న్యూస్..బీసీ వర్గాల నిరుద్యోగ యువత కోసం నిర్వహించే ఉపాధి ఉచిత నైవుణ్యాభివృాఎద్ధి శిక్షణ కార్యక్రమం పోస్టర్ ను ఎఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల శాఖ నిర్వహణలో ఉచిత శిక్షణ తో పాటు ఉద్యోగావకాశాలను కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు,డివిజన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి,పధ్రాన కార్యదర్శి కుమారస్వామి,నాయకులు గోవింద్,మునికందన్,శ్రీకర్,పెద్ది శ్రీనివాస్,మురళీపంతులు,రహీం తదితరులు పాల్గోన్నారు.

# ఈ అనంత కోటి సృష్టికి మూలం జగన్మాత : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఈ అనంత కోటి సృష్టికి మూలం అమ్మవారేనని, ఆ తల్లి ఇచ్చిన జీవితాన్ని సార్ధకం చేసుకోవడానికి భగవంతుని యందు భక్తి, ప్రకృతి నందు సంరక్షణ కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం చింతల్ 128 డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని ఇంద్ర సింగ్ నగర్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. తదనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, భగత్ సింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనాథ్ రావు, బుచ్చిరెడ్డి, వరదరాజు, ప్రేమ్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, నారాయణరెడ్డి, ఇంద్రసింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు భూషణం గౌడ్, అప్పారావు, రాజశేఖర్, భాస్కర్, శ్రీనివాసులు, సత్తయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని కబ్జాకు యత్నించిన వారిని కఠినంగా శిక్షించాలి



**ప్రభుత్వానికి మాజీద్ షరీఫ్ వినతి**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మండల పరిధిలోని మౌలాలిలో గల తమ భూమిని కబ్జా కోసం ప్రయత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని అత్తాపూర్‌కు చెందిన మాజీద్ షరీఫ్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మౌలాలి డివిజన్ పరిధిలోని అర్టీసీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఉప్పరిగూడలోని మద్దత్ ఏ మాష్ దర్గా నిర్వహణ కోసం సయ్యద్ రజాఅలీ హుస్సేని కి 'నిజాం' ముంతాకాజ్ (ఉత్తర్వులు) ఇచ్చార ని చెప్పారు. ఆయన నుంచి 1966లో తమ అమ్మమ్మ యూసఫ్ బేగంకు హైకోర్టు ద్వారా ఆర్టీసీ కాలనీలోని సర్వే నెంబర్ 398, 399, 409లలో పాటు ఇతర సర్వే నెంబర్ లలోని 315 ఎకరాల భూమిపై హక్కులు లభించి నట్లు వెల్లడించారు. 1990లో ఆనాటి కలెక్టర్ ఆదేశాల మేరకు, అప్పటి ఎమ్మార్వో ఉత్తర్వు లు ఇచ్చిన రెవిన్యూ (పహాని)లో నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పహానిలో నమోదు చేయకపోవటం వల్ల తప్పుడు ధ్రువ పత్రాలతో ఒకరు 19 ఎకరాలు కబ్జా చేయడా నికి ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన ఆరోపించా రు.ఇదే విషయమై తాను ఇటీవల మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేయగా, పలువురిపై కేసులు నమోదు అయినట్లు మాజీద్ షరీఫ్ చెప్పారు. ఈ సమావేశంలో న్యాయవాది రత్నాకర్ పాల్గొన్నారు.

## రోడ్డు పనుల ఆలస్యంపై కార్పొరేటర్ ఆగ్రహం ...



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ లోని స్ట్రీట్ నెంబర్ 16 సీసీ రోడ్డు పనులు గత రెండు నెలలుగా నత్త నడకన సాగుతుండడంపై కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం జిహెచ్ఎంసి అధికారులు, జలమండలి అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి, సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ లతో కలిసి స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు పరిశీలించారు. ఆరు డ్రైనేజీ సీవరేజ్ పైప్ లైన్ మ్యాన్ హోల్స్ కృంగిపోవడంతో పనులు ఆలస్యంగా జరుగుతున్నట్లు అధికారులు వివరించారు. దీనిపై ఆగ్రహించిన కార్పొరేటర్.. మున్సిపల్ మరియు జలమండలి, సేవరేజ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మరో మారు ప్రజల నుంచి తనకు ఫిర్యాదులు వస్తే సహించేది లేదని కార్పొరేటర్ అధికారులకు తెలిపారు. కాంట్రాక్టర్, అధికారులు కలిసి రోడ్డు నిర్మాణాన్ని నాణ్యతతో నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ ఈ రమేష్ , ఏ ఈ చంద్రశేఖర్ , వర్క్ ఇన్స్పెక్టర్ రాము, వాటర్ వర్క్స్ జిఎం రామకృష్ణ , డీజీఎం కృష్ణ , శానిటైజింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్బయ్య , కాంగ్రెస్ పార్టీ లీడర్స్ మహేష్ కుమార్, శివకుమార్, అభిషేక్, జగదీష్, హితేష్, తదితరులు పాల్గొన్నారు.

## జనవాసాల మధ్య పశువుల పాక

- దోమలు, ఈగలతో కాలనీ వాసుల ఇక్కట్లు - కార్పొరేటర్‌కు ఫిర్యాదు
- సందర్శించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిదిలోని టీచర్స్ కాలనీ ఫేస్-2లో నిర్వహిస్తున్న పశువుల పాక మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దోమలు, ఈగల మూలంగా వ్యాధుల బారిన పడుతున్నామని కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి ఫిర్యాదు చేశారు. కాలనీ వాసుల ఫిర్యాదుతో కాలనీని సందర్శించిన కార్పొరేటర్ పశువుల పాకతో పాటు అక్కడ ఉన్న పరిసరాలనుపరిశీలించి కాలనీలో రోడ్లు, భూగర్భడ్రైనేజీ పైప్ లైన్ నూతన నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వెంటనే సంబందిత అధికారులు కాలనీలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని సూచించారు. పశుపోషణ యజమానితో మాట్లాడి షెడ్డు మూలంగా కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికపుడు పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఎప్పటికపుడు వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్యనగర్ కాలనీ అధ్యక్షులు జలంధర్‌రెడ్డి, టీచర్స్ కాలనీ ఫేస్ - 2 అధ్యక్షులు శివ ముదిరాజ్, టీచర్స్ కాలనీ ఫేస్-3 అధ్యక్షులు సాయిరెడ్డి, ఉపాధ్యాయుల మోర్చా కన్వీనర్ భూపాల్‌రెడ్డి, బిజెపి డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న భాస్కర కళా సామ్రాజ్యం వారి పౌరాణిక పద్య నాటకం

### కళాకారులను సత్కరించిన నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదసరా శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని శ్రీ భాస్కర కళా సామ్రాజ్యం వారి సమర్పణలో నిర్వహించిన పౌరాణిక పద్య నాటకాలు జనరంజకంగా సాగుతున్నాయి. నవరాత్రోత్సవాల సందర్భంగామోతినగర్ శ్రీ శృంగేరి శారదా శంకర్ మట్ లో పుసుపులేటి మునిస్వామి నాయుడు స్వరపరచిన శ్రీ కృష్ణ తులాభారం పౌరాణిక పద్య నాటకం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. ఉత్సవాలలో నాటక ప్రదర్శనలకు ఉన్న ఆదరణ శ్రీ కృష్ణ తులాభారం నాటక ప్రదర్శనలో కనిపించింది. నాటకాన్ని తిలకించిన ప్రేక్షకులు కళాకారుల నటనా కౌశల్యాన్ని అభినందించకుండా ఉండలేక పోయారు. ప్రేక్షాకాధరణ పొందిన ఈ నాటక ప్రదర్శనలో శ్రీ కృష్ణుడుగా కుందుర్తి వెంకటక్రిష్ణ, నారదుడుగా కె. గణేష్‌కుమార్, వసంతుడుగా మల్లాది భాస్కర్, గర్భాచార్యగా కుందుర్తి నాగాదిత్య శర్మ, సత్యభామగా శ్రీ మతి రత్నశ్రీ, రుక్మిణిగా శ్రీ మతి తురుమలాభి, నళినిగా శ్రీ మతి పద్మ లు నటించి మెప్పించారు. నాటక ప్రదర్శనకు కె. సత్తిబాబు సంగీతం, యం వీర్రాజు డోలక్, శ్రీనివాస్ మేకప్, శ్రీనివాస్ గుడివాడ బ్రదర్స్ లైటింగ్ అండ్ సౌండ్ అందించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. పుచ్చ చంద్రశేఖర్ నిర్వహణలో జరిగిన ఈ నాటక ప్రదర్శన ఆద్యంతం ఆహ్లాదంగా సాగింది. నాటక ప్రదర్శన అనంతరం ఆలయ ధర్మకర్త చివుకుల శ్రీ రామచంద్రమూర్తి కళాకారులను ఘనంగా సత్కరించారు.

## విద్యార్థులు కోర్సుల ఎంపికను ఎప్పటికప్పుడు మార్చుకుంటున్నారు

**- సింఘానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పృథ్వి యాదవ్**



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్బీ నేడు పంచవ్యాప్తంగా ప్రస్తుత ట్రెండ్ కి, పరిస్థితులకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు రోజురోజుకు జరుగుతున్నాయని ట్రెండ్ కి తగినట్లు సరైన కోర్సులను ఎంచుకొని ముందుకు సాగేవారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాజస్థాన్ ఉదయపూర్ కు చెందిన సర్ పదంపట్ సింఘానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ పృధ్వి యాదవ్ అన్నారు. మంగళవారం అమీర్పేట్ ఎం పి ఎం మాల్ లో యూనివర్సిటీ సౌత్ ఇండియన్ రీజినల్ కార్యాలయాన్ని ఆయన అడ్మిషర్ష్ న్ డైరెక్టర్ అలుగాని సంజీవ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఈ యూనివర్సిటీ ప్రత్యేకతలను వివరించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్లలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉత్తమమైన ఉపకార వేతనాలు అందించి విభిన్న రకాల కోర్సులను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అన్ని యూనివర్సిటీలలో కాంబినేషన్ కోర్సులకు మంచి డిమాండ్ ఉందని అన్నారు. ప్రత్యేకంగా డేటా సైర్ష్న్, ఐటీ, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెర్ష్ న్ కోర్సులలో విద్యార్థులు చేరేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారని అదేవిధంగా బిజినెస్ మేనేజ్మెంట్ కోర్సులలో కూడా చాలామంది విద్యార్థులు చేరుతున్నారని అన్నారు. ప్రస్తుతం కొన్ని కంపెనీలు వారు ఉత్పత్తులకు సంబంధించిన కోర్సులను ప్రకటిస్తూ ఆ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు వారి సంస్థలోని ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తుండడం అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో చాలా ప్రైవేట్ సంస్థలు వారికి కావలసిన నైపుణ్యాలపై కోర్సులను రూపొందించి విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నా రానారు.తమ విశ్వవిద్యా లయంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి పెయింట్ టెక్నాలజీ ని పరిచయం చేస్తునట్టు వెల్లడించారు.

## డెంటల్ ఇంప్లాంట్ సెంటర్, పోలిక్లినిక్ ప్రారంభోత్సవానికి డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానం




నిజాంపేట్ మేజర్ న్యూస్ :శ్రీ బాలాజీ సూపర్ స్పెషలిటీ డెంటల్ ఇంప్లంట్ సెంటర్, పోలీక్లినిక్ యజమానులు డాక్టర్ బాలాజీ కేతినేని మంగళవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ని డిప్యూటీ మేయర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 12 తేదీన మల్లంపేట్ విలేజ్ పిజిఆర్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ సూపర్ స్పెషలిటీ డెంటల్ ఇంప్లంట్ సెంటర్, పోలీక్లినిక్ ప్రారంభోత్సవనికి ముఖ్య అతిధులుగా రావాలని ఆహ్వానించారు.

## సినీనటుడు రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియో జకవర్గం పరిధి లోని సీనియర్ సినీ నటులు నటకిరీటి విలక్షణ నటుడు రాజేంద్రప్రసాద్ కూతురు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం మాజీమంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ రాజేంద్ర ప్రసాద్ ను వారి హిందూ విల్లాస్ లోని వారి నివాసానికి వెళ్లిన వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ కూతురు గాయత్రి చిత్రపటం వద్ద నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడి కోరారు. అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్ రాజేంద్రప్రసాద్ ఇతర కుటుంబ సభ్యులను గాయత్రి మృతి పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : కేసీఆర్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సిపి ఆదేశానుసారం మంగళ వారం రోజున టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.కాలనీలో కలియ తిరుగుతూ డబల్ బెడ్ రూం లలో నివసించే వారి వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని అన్నారు .పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. అందులో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి బ్లాక్ లో వారి యొక్క సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. కాలనీలో ఏవైనా సమస్యలు ఉంటే 100 కాల్ చేయాలని సూచించారు. పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తారని ప్రజలు మహిళలు ఎలాంటి భయాలకు ఆందోళనకు గురికాకుండా నిర్భయంగా ఉండాలని సూచించారు. ఏ సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని సూచించారు. అవుట్ పోస్టులో 24X7 పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కాలనీలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడిన ఏవైనా సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు పోలీసులు ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు .గుర్తు తెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయొద్దని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఓటర్ జాబితా రూపకల్పన

## :రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

***- నవంబర్ 6 లోపు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానాల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటర్ నమోదు గడువు***
***- ఎమ్మెల్సీ ఓటర్ దరఖాస్తు గడువు పై విస్తృత ప్రచారం నిర్వహించాలి***
***- అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడు, పట్టభద్రులు మరోసారి కొత్తగా తమ ఓటును నమోదు చేసుకోవాలి.***
***- డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై అభ్యంతరాల స్వీకరణ.***
***- గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లా కలెక్టర్ కు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించిన సీఈఓ.***




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిది: రాష్ట్రంలో ఖాళీ త్వరలో కానున్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి మెదక్– నిజామాబాద్– అదిలాబాద్– కరీంనగర్ జిల్లాల ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, వరంగల్– ఖమ్మం –నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం తేదీ :29.3.2025 న ఖాళీ కానున్నందున, వీటి భర్తీ కోసం ఓటరు జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం చేపట్టాలని కలెక్టర్లకు సీఈఓ ఆదేశించారు.ఓటర్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ స్థానాలు, ఓటర్ నమోదు పై అక్టోబర్ 16, అక్టోబర్ 25న వార్త పత్రికలలో నోటీసు జారీ చేయాలని అన్నారు. ఈ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు లిఅర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు , పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా తయారు చేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం, పట్టభద్రులు ఫారం 18 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్ 6 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. నవంబర్ 1,2024 ముందు 6 సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యా బోధనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు, నవంబర్ 1,2024 కంటే 3 సంవత్సరాల క్రితం (1 నవంబర్ 2021) నాటికి డిగ్రీ లేదా సమాన స్థాయి విద్య పూర్తి చేసుకున్న పట్టభద్రులు ఓటరుగా నమోదు కావడానికి అర్హులని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు, పట్ట బద్రులు తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా %ఎవశీవశ్రీఖఅస్త్రుఖు.అఱఎ.అఱ% అనే వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు గడువు పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, జిల్లాలోని డిగ్రీ ప్రొఫెషనల్ కాలేజీల , ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు , అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటర్ గా నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు జాబితా రూపొందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల పై కలెక్టర్లకు శిక్షణ అందించారు. ఈ వీడియో సమావేశం లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , రెవిన్యూ అదనపుకలెక్టర్ మాధురి , ట్రైనీ కలెక్టర్ మనోజ్ , ఆర్ డి ఓ రాజు ,ఎన్నికలవిభాగం సూపరెంటెండెంట్ ఆంథోనీ , తహసీల్దార్ దేవదాస్ పాల్గొన్నారు.



# శ్రీ దుర్గాదేవి రూపంలో వన దుర్గామాత





పాపన్నపేట మేజర్ న్యూస్: దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆరవ రోజు మంగళ వారం నాడు శ్రీ దుర్గాదేవి ముదురు నీలం రంగు లో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయం గణపతి పూజ, అఖండ దీపారాధన నిర్వహించారు .ఈ సందర్భంగా గోకుల్ షెడ్ లో ఉత్సవ విగ్రహాన్ని ముదురు నీలం రంగు అలంకరణలో అమ్మవారిని దుర్గాదేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొనగా వేద పండితులు సనాతన శర్మ శంకర్ శర్మ పార్థివ శర్మ మురళి చారి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు వచ్చే భక్తుల కోసం నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ తో పాటు సిబ్బంది సూర్య శ్రీనివాస్ ప్రతాపరెడ్డి లక్ష్మీనారాయణ బ్రహ్మాచారి రవి కుమార్ తదితరులు ఏర్పాట్లు చేశారు

**ఘనంగా అమ్మవారి బోనాలు...**

ఘనంగా అమ్మవారికి బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు బోనాలను స్థానిక గోకుల్ షెడ్ నుండి రాజగోపురం వరకు నిర్వహించినారు ఈ బోనాల కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# భారత దేశంలో పుట్టడం గొప్ప అదృష్టం



మేజర్ న్యూస్, నంగునూర్: సంస్కృతి, సంప్రదాయం కలిగిన భారత దేశంలో పుట్టడం గొప్ప అదృష్టంగా బావిచాలని ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ సహకార్యవాహ బొల్లి నర్సింలు అన్నారు.మంగళవారం నంగునూరు లో ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంత్సరాలు అయిన సందర్భంగా స్వయం సేవకులు గ్రామ ప్రధాన వీధులలో ఘనవేష్ తో పద సంచలనం (కవాతు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశం ధర్మం, సంస్కృతి సంప్రదాయాలను,దేశ సమైక్యాతను కాపాడుటకు ఆర్ఎస్ఎస్ ను డాక్టర్ కేశవ బలిరామ్ హెడ్గే స్థాపించరన్నారు.ఆర్ఎస్ఎస్ శాఖ లో వ్యక్తి నిర్మాణం, క్రమశిక్షణ నేర్పడం జరుగుతుందని తెలిపారు. భారత దేశంలో పుట్టి దేశం విచ్చిన్నం కోసం కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నారని వాటిని తిప్పికొట్టేందుకు స్వయం సేవకులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సంపర్క్ ముదిగంటి రవీందర్ రెడ్డి, నంగునూరు మండల ఆర్ఎస్ఎస్ ఖండా కార్యవాహ రాగుల వీరారెడ్డి, స్వయంసేవకులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.. పేటలోని పలు ప్రధాన కూడళ్లలో మహిళలు పలు రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ఉంచి ప్రత్యేకంగా బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు.. అధిక సంఖ్యలో చిన్నారులు మహిళలు తదితరులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు..